ప్రజాశక్తి

మంగళవారం 20 జూన్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ప్రదర్శనను తిలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవాలి

కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకతి వైపరీత్యాలను ప్రజలు ధైర్యంగా వాటిని ఎదుర్కోవాలని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ప్రకతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని ఎదుర్కొనే విధానంపై జిల్లాలోని వివిధ వర్గాలకు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్.డి.ఆర్.ఎఫ్.) ఇస్తున్న శిక్షణలో భాగంగా సోమవారం ఒంగోలులో కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని 60 మంది ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌డిఆర్‌ఎఫ్. వినియోగిస్తున్న వివిధ పరికరాలను ప్రదర్శించారు. ప్రదర్శన, శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 27 వరకూ ఎస్‌డిఆర్‌ఎఫ్ పదో బెటాలియన్ కు చెందిన 18 మంది సభ్యులు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, ఆపదమిత్ర వాలంటీర్లకు విపత్తుల సమయంలో వ్యవహరించాల్సిన విధానాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తీరప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. చీమకుర్తిలో గ్రానైట్ క్వారీలలో కూడా అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, విపత్తుల నిర్వహణ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాధురి, జడ్‌పి సిఇఒ బి.జాలిరెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆడ బిడ్డలకు అండగా ఉంటాం

- రాష్ట్ర ప్రజలకు భద్రత లేదు
- గంజాయి ముఠా రెచ్చిపోతుంది
- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి -చెరుకుపల్లి, బాపట్ల జిల్లా

ఆడ బిడ్డలకు అండగా ఉంటామని టిడిపి జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం పరిధిలోని ఉప్పాలవారిపాలెంలో హత్యకు గురైన 10 వ తరగతి విద్యార్థి అమర్‌నాథ్ కుటుంబ సభ్యులను చంద్రబాబు నాయుడు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మృతుడి సోదరితో మాట్లాడారు. అంగన్‌వాడీ ఆయా ఉద్యోగం చేసుకుంటావా.. బాగా చదవి మీ తమ్ముడిని చంపిన వారిపై పగ తీర్చుకుంటావా అని ప్రశ్నించారు. తాను బాగా ఇలాంటి దుర్మార్గులను సమాజం నుంచి తరిమికొడాతానని బాలిక తెలిపింది. ఎన్‌టిఆర్ ట్రస్టు తరపున బాలికను దత్తత తీసుకుంటామని, ఇక నుంచి ఆ బిడ్డకు అండగా ఉంటామని చంద్రబాబు నాయుడు తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భద్రత లేకుండా పోయిందన్నారు. తమ అక్కను ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు అమర్‌నాథ్‌పై కిరాతంగా పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడం దుర్మార్గమని తెలిపారు. ఘటన జరిగిన 7 గంటల తర్వాత మీడియాలో వచ్చిన వార్తలు చూసి పోలీసులు స్పందించడం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. బాధిత కుటుంబం స్థానిక సిఐ ఫిర్యాదు చేస్తే వెంటనే ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ఘటన తర్వాత నిందితులు నేరుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి కౌంటర్ కేసు పేట్టేందుకు ప్రయత్నిం చినట్లు తెలిపారు. తాను చనిపోయేందుకు తనపై హత్యాయత్నానికి పాల్పడిన వారి పేర్లను అమర్‌నాథ్ స్పష్టంగా చెప్పినా పోలీసులు స్పందించకపోవడం శోచనీయమని తెలిపారు. ఇంత ఘోరం జరిగితే సిఎం ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా అని పేర్కొన్నారు. బీసీ బిడ్డకు జరిగిన అన్యాయాన్ని పట్టించుకోరా? అని ఎద్దేవ చేశారు. ఎంపీ వచ్చి లక్ష రూపాయలు ఇచ్చి కేసు పెట్టొద్దు, అంగన్‌వాడీ ఆయా ఉద్యోగం ఇస్తామని చెబుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ఎంపి మంత్రుల ఇళ్లలో ఇలా జరిగితే ఊరుకుంటారా అని చంద్రబాబు ప్రశ్నించారు. మచిలీపట్నంలో డిగ్రీ

▶ 2లో

ఉపాధి కూలీలకు

వేతన బకాయిలు విడుదల చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న కూలీలకు ఏడు వారాలుగా ఇవ్వాల్సిన వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కూలీలు ఏడు వారాలుగా పని చేస్తున్నా వేతనాలు ఇవ్వలేదని తెలిపారు. చేసిన పనికి డబ్బులు ఇవ్వకపోతే కూలీలు ఏం తిని బతకాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు వారాలకు ఒకసారి వేతనాలు ఇవ్వాలని, ఆలస్యమైతే వడ్డీతో కలిపి ఇవ్వాలని చట్టం చెబుతున్న పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా మండి పోతున్నాయని, జనం బయటికి రావటానికి భయపడుతున్న పరిస్థితుల్లో పొట్టకూటి కోసం కష్టజీవులు పనికి పోవడం లేదన్నారు. ఎండ తాకిడికి కూలీలు తెచ్చుకున్న మంచినీళ్లు కాగిపోతున్నట్లు తెలిపారు. ఆ నీరు తాగితే

ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కూలీలు

విరోచనాలు అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రోజువారీ కనీస వేతనం రూ.272 రావట్లేదని తెలిపారు. కొలతలు తగ్గించి కనీస వేతనం పెంచాలన్నారు. కరువు కాలంలో కష్టజీవుల కడుపు నింపేందుకు వచ్చిన ఉపాధి హామీ చట్టం కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పుల ఫలితంగా పేదలకు పనికి దూరమవుతున్నదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.600 నిర్ణయించాలన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో కనీస వేతనం రూ.350 ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతిఘటిం చాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూలీలు పని ప్రదేశంలో ప్రమాదాలకు గురైనప్పుడు వారికి మెడికల్ కిట్లు అందుబాటులో లేవన్నారు. వడదెబ్బకు పడిపోయినా కనీసం ఒఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులోని లేవని తెలిపారు. పని ప్రదేశంలో మజ్జిగ, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, తట్టా, పలుగు, పారకు పారితోషకం ఇవ్వాలని డిమాండ్

▶ 2లో

వస్త్ర నిల్వలను

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

కలెక్టరేట్ వద్ద చేనేతల ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న చేనేతలు,

నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, చేనేత రంగంలో ఉన్న 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, చేనేత వస్త్రాలపై జిఎస్టి రద్దు చేయాలని, నేతన్న పథకాన్ని షెడ్డు కార్మికులకు, ఉపవృత్తుల వారికి వర్తింపజేయాలని కోరుతూ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి చేనేత కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు పని లభించడం లేదని, ఫలితంగా ఆర్థిక బాధలతో చేనేత కార్మికులు సతమతమవుతున్నారని, తక్షణం ప్రభుత్వమే బాధ్యత తీసుకొని నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు. మిల్లు వస్త్ర తాకిడికి చేనేతల బతుకులు తలకిందులు అవుతున్నాయని అన్నారు. చేనేతకు కేటాయించిన 11 రకాలు కూడా మరమగ్గాలపై తయారవుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. మరోవైపు మిల్లు వస్త్రాలను చేనేత వస్త్రాలుగా చాలా మంది చెలామణి చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. చేనేతలపై జిఎస్టి వేసి నేతన్నల నడ్డి విరుస్తున్నారన్నారు. నేతన్న నేస్తం పథకాన్ని కార్మికులందరికీ షెడ్డు కార్మికులకు, ఉపవృత్తుల వారికి వర్తింపజేయాలని నాయకులు డిమాండ్ చేసారు. అనంతరం చేనేత నాయకత్వ బృందం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యలు వివరించి చర్చించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, దేవన వీర నాగేశ్వరరావు, సత్యనారాయణ, బాలాజీ, శీలం వెంకటేశ్వర్లు, ఎం వెంకట్రావు తదితరులు

▶ 2లో

ఆడ బిడ్డలకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థినికి గంజాయి, డ్రగ్స్ ఇచ్చి వైసిపి కార్యకర్త అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపారు. ఆడబిడ్డలకు అండగా ఉంటే కుల రాజకీయం చేస్తున్నారంటున్నారు. ఆడబిడ్డలు అన్యాయానికి గురవుతుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ బాధిత కుటుంబానికి అండగా నిలబడకపోతే ఆ కుటుంబానికి న్యాయం జరిగేదా అని తెలిపారు. గంజాయి మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోవటం వల్లే రాష్ట్రంలో ఈ దుస్థితి ఏర్పడినట్లు తెలిపారు. గంజాయి అరికట్టాలని తాము చెబితే.. టీడీపీ కార్యాలయంపై దాడి చేశారన్నారు. సిఎం ఇంటికి కూతవేటు దూరంలో ఎస్‌సి యువతిపై సామూహిక అత్యాచారం జరిగితే కనీసం ముఖ్యమంత్రి స్పందించరా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో ముస్లిం మైనార్టీ బాలికలపై అత్యాచారం జరిగితే తాము కఠినంగా వ్యవహరించినట్లు తెలిపారు. విశాఖలో ఎంపీ భార్య, కుమారుడిని కిడ్నాప్ చేశారంటే అధికార పార్టీ ఎంపీ కుటుంబానికే రక్షణ లేదంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే పోలీసు వ్యవస్థ కు సిగు అనిపించటం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలాపురంలో మున్సిపల్ చైర్మన్ సాక్ష్యాత్తు మంత్రి ముందే దౌర్జన్యం చేశారంటే రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా అర్థమవుతుందన్నారు. మహిళలకు రక్షణ కల్పించే బాధ్యతను తాను తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి చిత్తుచిత్తుగా ఓడించి కూకటి వేళ్లతో సహా పెకిలించి బంగాళా ఖాతంలో పడవేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.ఎం కొండయ్య, టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, ఉమ్మడి గుంటూరు జిల్లా ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అనంతరం ఎంపిడిఒ కష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యదర్శి సంఘం నాయకులు జి.రాములు, కత్తి మత్తయ్య, ఎన్.వెంకటేశ్వర్లు, కత్తెర సామెలు, గాలిమోటు ఏసేబు, సత్యం, యేసు, కెవిపిఎస్ నాయకుడు కె.యోబు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్.పురం: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు విమర్శించారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరతూ ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.2లక్షల కోట్లు కేటాయించాల్సి ఉందన్నారు. అయితే కేవలం రూ. రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. కూలీల ఉపాధి పనులకు దూరం చేసేందుకు రెండు పూటలా పని విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు నరసింహులు, మోహన్, కూలీలు పాల్గొన్నారు.

వస్త్ర నిల్వలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ చేనేత ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి కొండయ్య, మేడ వెంకట్రావు, బీరకాయ పరమేశ్వరరావు, కాటూరి వెంకటేశ్వర్లు, హేమ సుందర్ రావు, బండారు బాలాజీ, చింతం గంగాధర్‌రావు, దాశరథి, మాచర్ల గౌరీ శంకర్, గుంటూరు మల్లికార్జున, కోట సుబ్బారావు, భూషణ్‌బాబు, ఎన్ బాబురావు పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, ఏఐటీయూసీ, రాష్ట్ర చేనేత జన సమాఖ్య, చేనేత కాంగ్రెస్, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం తదితర సంఘాల తరపున కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర

పల్లె నిద్రను జయప్రదం చేయండి

తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దామచర్ల జనార్దన్‌రావు పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలో ఈనెల 21న నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య బస్సుయాత్ర, పల్లె నిద్ర కార్యక్రమం విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 21న ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నం మండలం పల్లెపాలెం గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టనున్న ఈ బస్సు యాత్ర ద్వారా ప్రజలలో చైతెన్యం తెచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు నడవాలని తెలిపారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

జోన్ -4 లోని 5పార్లమెంట్ స్థానాలలో జరిగే బస్సు యాత్ర ముందుగా ఒంగోలు నియోజకవర్గం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఒంగోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బస్సు యాత్ర కొత్తపట్నం బస్ స్టాండ్ మీదగా కొప్పోలు, కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామాల మీదగా నల్లూరి గార్డెన్స్ వద్దకు చేరుకొని, సాయంత్రం 4.00 గంటలకు కె. పల్లెపాలెం గ్రామంలో బహిరంగసభ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 22న పల్లెపాలెం నుంచి ఈతముక్కల, సూరారెడ్డి పాలెం గ్రామాల మీదగా కొండేపి నియోజకవర్గం లోకి ప్రవేశిస్తుందన్నారు. బస్సు యాత్ర, పల్లెనిద్ర కార్యక్రమంలో ఒంగోలు నియోజక వర్గం టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కుష్టువ్యాధి తీవ్రతను తగ్గించాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కుష్టువ్యాధి నిర్మూలనా కార్యక్రమం అమలుపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

జిల్లాలో కుష్టువ్యాధి తీవ్రతను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన జాతీయ కుష్టువ్యాధి నిర్మలనా కార్యక్రమం అమలుపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించడానికి ఈ నెల 26వ తేదీ నుంచి జులై 16వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరియు సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేయాలన్నారు. అనుమానం ఉన్న వారిని మెడికల్ ఆఫీసర్ వద్ద తీసుకుని వెళ్లాలన్నారు. మెడికల్ ఆఫీసర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా కుష్టు నివారణ అధికారి సివి రమాదేవి, డిపిఎంఓ డాక్టర్ రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్ దెబోరా, మలేరియా అధికారులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి సర్వే పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్

కుష్టు వ్యాధి గుర్తింపునకు ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-బాపట్ల

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఈ నెల 26 నుంచి జూలై 16వరకు ఆశా కార్యకర్తలు వాలంటీర్లు టీములుగా ఏర్పడి ఇంటింటికీ తిరిగి అందరినీ పరీక్షించి కుష్టు అనుమానిత లక్షణాలు ఉన్న వారిని వ్యాధి నిర్ధారణ కోసం పీహెచ్‌సీకి పంపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కోఆర్డినేట్ కమిటీ సమావేశంలో కుష్టు వ్యాధి గుర్తింపు ప్రత్యేక పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ వైద్యులు వ్యాధి నిర్ధారణ చేసి అవసరం ఉన్న వారికి మందులు ఉచితంగా ఇస్తారు. కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే కార్యక్రమానికి అందరూ సహకరించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి సీవీ రమాదేవి, డిపిఎంఓ రోహిణి రత్నశ్రీ, సాదిక్, జిల్లా మలేరియా అధికారి రాజకుమార్, డీపీఓ రాంబాబు, డీపీఆర్ఓ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ దెబోరా, డిపిఎంఓలు సుబ్బరాజు, సుబ్రహ్మణ్యం, హసన్ పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘ సమస్యలు పరిష్కరించండి

విఒఏను కొనసాగించాలి: ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామంలో డ్వాక్రా సంఘ సభ్యులు సమస్యలు పరిష్కరించి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న ఎపిఎం, సిసిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి కోరారు. డ్వాక్రా సంఘ సభ్యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మట్టిగుంట డ్వాక్రా సంఘ సభ్యులు గత 20 ఏళ్ళుగా జల జీవన్ గ్రామ సమైఖ్య సంఘంగా ఏర్పడి జిల్లాలో ఆదర్శ గ్రామ సమైఖ్యగా పేరు పొంది అవార్డులు అందుకున్నారన్నారు. వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రామ సంఘానికి రూ.10 లక్షల రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేవారని తెలిపారు. వాటిని అందరూ కుటుంబ అవసరాలకు వాడుకుంటూ క్రమం తప్పకుండా రుణాలు చెల్లిస్తూ రూ.30 లక్షల ఆదాయంతో ఆదర్శంగా పనిచేస్తుందన్నారు. గత సంవత్సరం నుంచి ఎపిఎం రవికుమార్, సిసి కవిత గ్రామ సభ్యులతో సంబంధం లేకుండా గ్రామ బాడీని మార్చారన్నారు. ఎపిఎం, సిసి ఇద్దరూ కలసి రాజకీయంగా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్(విఒఎ)ను మార్చాలని సభ్యులతో సంబంధం లేకుండా గ్రామసభతో సంబంధం లేకుండా వ్యవహరిస్తూ సభ్యులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సమస్యకు కారణమైన ఎపిఎం రవికుమార్, సిసి కవితపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు శ్రీకాంత్, గ్రామ డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్.నెం.334/2019
సూర చంద్రశేఖర్‌రెడ్డి ..... వాది
వర్సెస్
రాచకొండ వెంగళరాయుడు ...ప్రతివాదులు
ప్రతివాది అడ్రస్:-
రాచకొండ వెంగళరాయుడు
తండ్రి చిన్ననాగయ్య, ఆకవీడు గ్రామం మరియు పోస్టు,రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:20.06.2023 న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించ బడును.
(పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: పిడతల రాజశేఖరరెడ్డి
స్థలం: గిద్దలూరు వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు.
తేది:19-06-2023 సెల్ నెం.9948897433

C.P.C ఆర్డరు 21 రూలు 54 నోటీస్
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
E.P.NO 15 of 2022
O.S.NO. 20 of 2017
బిట్వీన్
శిఖాకొల్లి రోశమ్మ .....D.H.R
V/S
శిఖాకొల్లి నాగలక్ష్మి ....J.D.R
TO
J.D.R... శిఖా కొల్లి నాగలక్ష్మి W/o లేటు రంగనాయకులు, DOOR NO.11-25, రామకృష్ణాపురం, చీరాల మండలం
పై నంబరు E.P లో J.D.R అయిన మీకు సి.పి.సి ఆర్డరు 21 రూలు 54 నోటీసు జారీ నిమిత్తం ది.21-6-2023 వ తేదీ కి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏ విధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉ: 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను.లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియ పరచడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఇట్లు
పుల్లెల హరిబాబు,
అడ్వకేట్ కొత్తపేట - చీరాల 523157
Cell:9948320308.

'కుందేరు'ను అధికారులే ఆక్రమిస్తున్నారు

మాజీ మంత్రి పాలేటి ఆరోపణ

ప్రజాశక్తి-బాపట్ల

చీరాల పరిసర ప్రాంతాల మురుగు నీటిపారుదలకు సహజ సిద్ధంగా ఏర్పడ్డ కుందేరు కాలువను ప్రభుత్వ శాఖల అధికారులే ఆక్రమిస్తున్నారని చీరాల మాజీ శాసనసభ్యులు పాలేటి రామారావు సోమవారం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇచ్చిన అనంతరం బాపట్లలో విలేకరులతో ఆయన మాట్లాడారు. చీరాల ప్రాంతంలో కుందేరు కాలువ ఆక్రమణలు తొలగించి మురుగు నీటిపారుదలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని కోరారు. పంచాయతీ రాజ్ ఇఇ చీరాల కొత్తపేట రోడ్డులో ఉన్న ఒక ఎకరం కుందేరు కాలువను మురుగునీటి పారుదల శాఖ ఇఇ

విలేకరులతో మాట్లాడుతున్న పాలేటి

ద్వారా ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. కుందేరు మురుగు కాలువ బాపట్ల మండలం పేరలి డ్రెయిన్ వద్ద నుంచి ప్రారంభమై సముద్ర తీరానికి 6 నుంచి 8 కిలోమీటర్ల దూరంలో సమాంతరంగా బాపట్ల, చీరాల, వేటపాలెం చిన్నగంజాం మండలాలలో దాదాపు 43 కిలోమీటర్లు ప్రయాణించి చిన్నగంజాం వద్ద సముద్రంలో కలుస్తుంది. పై నాలుగు మండలాలు చీరాల పట్టణంలోని వర్షపు, వరద, మురుగునీరు ఈ కాలువ ద్వారానే సముద్రానికి చేరుతోంది. దాని పూడికలు తీయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. నీటి ప్రవాహం సరిగా ఉండదు. పూడిక తీయక పోగా వేల ట్రాక్టర్లు మట్టితో కొత్తపేట గ్రామం వద్ద కుందేరును పూడ్చివేస్తున్నారు. దీనిలో డ్రైనేజీ శాఖ ఇఇ, పంచాయితీరాజ్ ఇఇ, కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. విచారణ జరిపి ఆక్రమణల చెర నుంచి కుందేరు కాలువను కాపాడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించామని తెలిపారు.

కౌలు రైతుల గ్రామసభలు

ఎస్‌టి,ఎస్‌టి కాలనీల్లో నిర్వహించాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రాల జారీ సభలు కాలనీల్లో నిర్వహించి ఇవ్వాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నేతలు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అనేక వేలమంది భూయజమానుల వద్ద, దేవదాయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు జిల్లాలో చాలా ప్రాంతాలలో ఆ భూములను సాగు చేస్తున్నప్పటికీ నేటికీ పంట సాగు ధ్రువీకరణ పత్రం (సిసిఆర్‌సి) పొందలేకపోతున్నారని అన్నారు. ఆయా దళితవాడల్లో కౌలు రైతుల కోసం గ్రామసభ నిర్వహించాలని కోరుతూ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో–ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ కౌలు రైతులు వ్యవసాయంపై ఆధారపడి కుటుంబాన్ని పోషించడం కష్టమైన ఈ కాలంలో కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందని అన్నారు. వారు బ్యాంక్ నుంచి పంట రుణాలు, పంట బీమా, వివిధ సబ్సిడీ పథకాలు పొందలేకపోతున్నారని కలెక్టర్‌కు వివరించారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు గుదే రాజారావు మాట్లాడుతూ జిల్లాలో దేవదాయ భూములు సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు గ్రామ సభలలో అవకాశం కల్పించి ఆ భూములు పొందిన రైతులకు ఒకేసారి కౌలు చెల్లించకుండా కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సు ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీలకు 3 విడతలుగా చెల్లింపు విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో రైతు భరోసా కేంద్రాల వారిగా కౌలు రైతుల గుర్తింపు కోసం గ్రామ సభలు ఈ నెలలో మొదలు పెడుతున్నామని అన్నారు. తదుపరి కలెక్టర్‌తో పంట సాగుదారుల చట్టం ప్రచారోద్యమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజ్, అద్దంకి నియోజకవర్గ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో–ఆర్డినేటర్ పులిపాటి వీరయ్య, బాపట్ల సిటీ కోఆర్డినేటర్ కే సరోజిని, దళిత మహాసభ అధ్యక్షుడు డి సింగయ్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టట్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

'జగనన్న సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కార్యాలయంలో జగనన్న సురక్ష పథకంపై సచివాలయ సెక్రటరీలు, వార్డు అడ్మిన్ల సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం విధివిధానాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు ఏమైనా పత్రాలు, సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాల గురించి సమస్యలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించడమే జగనన్న సురక్ష పథకం ఉద్దేశమని చెప్పారు. నెలరోజులపాటు కొనసాగనున్న ఈపథకంలో భాగంగా మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులు క్యాంపులు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. క్యాంపులు నిర్వహించి అమలు చేసే ఈ పథకంలోని అర్హులను ఆగష్టు 1న ప్రకటించనున్నట్లు తెలిపారు. క్యాంపులు ప్రారంభానికి ముందు ఈనెల 24 నుంచి వార్డు వాలంటీర్లు తమ పరిధిలోని గృహాలను సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఒంగోలు నగరానికి సంబంధించి 70 సచివాలయాలలో క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. జూలై 1 నుంచి క్యాంపుల నిర్వహిస్తామని చెప్పారు. ఇందుకోసం మూడు టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక టీంకు కమిషనర్, మరో టీంకు అసిస్టెంట్ కమిషనర్, ఇంకో టీంకు మున్సిపల్ ఇంజినీర్ నాయకత్వం వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ కె.మల్యాద్రి, సచివాలయ వార్డు అడ్మిన్లు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ సుజాత

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-చీరాల

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఎద్దుల బండిని ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చీరాల కారంచేడు రోడ్డులోని మంచినీటి చెరువు సమీపంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చీరాల ఉడ్‌నగర్‌కు చెందిన తేళ్ల రాజేష్(39) అనే వ్యక్తి పట్టణంలోని ఓ ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మృతుడు రాజేష్ గర్భిణులకు సంబంధించి చిలకలూరిపేట నుంచి తీసుకువచ్చేందుకు బయలుదేరాడు. ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేట వెళుతుండగా మార్గమధ్యంలో మంచి నీటి చెరువు వద్ద ఆగి ఉన్న ఎద్దుల బండిని వెనకనుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రాజేష్‌ను స్థానికులు గుర్తించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. 108 సిబ్బంది ఏరియా వైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స అందించే ప్రయత్నం చేసినప్పటికీ ఆ పాటికే తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి చేరుకున్న రాజేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య రాధా గ్రేస్, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇదిలా ఉండగా గర్భిణులకు అత్యవసర వైద్యం కోసం రక్తాన్ని తీసుకువచ్చే క్రమంలో ఒకరి ప్రాణాలు కాపాడటానికి ప్రయత్నిస్తూ తన ప్రాణాలు కోల్పోయాడు. దీంతో మృతుడు రాజేష్ కుటుంబ సభ్యులతో పాటుగా ఉడ్ నగర్‌లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదం ఘటనపై ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తేళ్ల రాజేష్(ఫైల్)

బేసిక్ లైఫ్ సపోర్ట్ పై అవగాహన

ప్రజాశక్తి మద్దిపాడు

విద్యార్థి దశ నుంచే బేసిక్ లైఫ్ సపోర్ట్ పై అవగాహన కలిగి ఉండాలని మద్దిపాడు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మానస, డాక్టర్ హనీఫ్ అన్నారు. మండల పరిధిలోని గుండ్లపల్లి ప్రభుత్వ హైస్కూల్లో బేసిక్ లైఫ్ సపోర్ట్ పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కువ మంది గుండెజబ్బులకు గురవుతున్నట్లు తెలిపారు. ఎవరైనా అకస్మాత్తుగా అపస్మారక స్థితిలో పడిపోతే బేసిక్ లైఫ్ సపోర్ట్ లో భాగంగా సిపిఆర్ అనే విధానం ద్వారా బతికించే అవకాశం ఉంద న్నారు. విద్యార్థులకు సిపిఆర్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్ రావు, ఎంపిహెచ్‌ఎస్ నాగేశ్వరరావు, విలేజ్ హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కీర్తి లక్ష్మి, ఎఎన్‌ఎం రంజాన్ బిబి, దరియా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పులి సంచారంతో ప్రజల బెంబేలు

ప్రజాశక్తి- అర్ధవీడు

అర్ధవీడు మండలం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని లోయ సమీప పల్లెల ప్రజలను చిరుత పెద్దపులి సంచారం కలవరపెడుతుంది. రెండు, మూడు నెలలుగా ఈ ప్రాంతంలో పెద్దపులితిష్ట వేసిఉంది. లక్ష్మీపురం, అయ్యవారిపల్లె, నాగులవరం. చింతమిల్లలపాడు పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరి స్తున్నట్టుగా అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో నమో దైంది. ఆయా గ్రామాల సమీపంలో నున్న చెరువులలో నీటితో పులి దాహం తీర్చుకుంటున్నట్లుగా ట్రాప్ కెమెరాల్లో నమోదైంది. తాజాగా అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని చింతమెలెల పాడు వద్ద నున్న పెండ్లి రాజయ్య నీటి కుంట వద్దకు పెద్దపులి రావడానికి గొర్రెల కాపరులు ఆదివారం గుర్తించారు. పొలాల్లో పులి పాద ముద్రలను గుర్తించి అటవీ శాఖ అధి కారులకు సమాచారం అందించారు. కాకర్ల వెలిగొండ ప్రాజెక్ట్ ఆనకట్ట సమీపంలోని మేట్టికొండ పాలనరవ పరిసరాల్లో పులి నివాసముంటున్నట్లు భావిస్తున్నారు. రెండు,మూడు నెలలుగ పులి పాదముద్రలు కనిపిస్తుండంతో ప్రజలు బయపడుతున్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-అద్దంకి

కొంగలను చంపడానికి వినియోగించే విషం తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. మండలంలోని సింగరకొండపాలెంకు చెందిన పెండేటి దుర్గా ప్రసాద్(20) సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. గత కొంతకాలం నుంచి మద్యానికి బానిసై తరచూ మద్యం సేవిస్తూ ఇంటిలో భార్యతో గొడవ పడేవాడు. ఆదివారం మనస్తాపానికి చెంది కొంగలను చంపే విషం మందును తాగాడు. విషం మందు తాగిన దుర్గా ప్రసాద్‌ను 108 సిబ్బంది చికిత్స కోసం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అతడి భార్య మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచి మృతి

ప్రజాశక్తి- కొమరోలు

మండలంలోని అమరావతి–కడవ రాష్ట్రీయ రహదారిపై ఎర్రంశెట్టివారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇడమకల్లు మాజీ సర్పంచి షేక్ కాశింపీరా మృతిచెందారు. ఈయన సైకిలుపై వెళుతుండగా బొలెరో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కాశింపీరా తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన మార్కాపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గిద్దలూరు వైద్యశాలకు తరలించారు.

కాశింపీరా(ఫైల్)

బైకును ఢీకొన్న లారీ యువకుడు మృతి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని యర్ర ఓబన్నపల్లి, బండి వెలిగండ్ల గ్రామాల మధ్యలో మోటారు సైకిల్‌ను బొప్పాయి లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో మోటారు సైకిల్ మీద వస్తున్న పోతిపోగు కోటేష్(18) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కొనకనమిట్ల మండలం మునగపాడు గ్రామానికి చెందిన పోతిపోగు దేవదానం కుమారుడు పోతిపోగు కోటేష్ దరిశి నుంచి వెళుతూ మార్గమధ్యంలో బొప్పాయి లోడ్‌తో వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన స్థలాన్ని ఎస్ఐ రామకృష్ణ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం కోసం దరిశి ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-చీరాల

ట్యూషన్ వెళుతున్న విద్యార్థి అమర్నాథ్‌ను పెట్రోలు పోసి అత్యంత దారుణంగా హతమార్చిన ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ యువజన విద్యార్థి జేఏసీ బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు మార్కు బాబు డిమాండ్ చేశారు. చదువు నేర్చుకోవాల్సిన విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నిందితులు ఎంతటి వారైనా సరే శిక్షించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. మరోచోట ఇలాంటి ఘటనలు పునరావడం కాకుండా శిక్షలను కచ్చితంగా అమలు చేసి ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బాధ్యత కుటుంబానికి అండగా ఉండి ఉద్యోగంతో పాటు ఆర్థిక సాయాన్ని అందించి ఆ కుటుంబానికి బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి డి సునీల్, చీరాల కన్వీనర్ రత్నబాబు, పర్చూరు కన్వీనర్ మోహన్ యాదవ్ పలువురు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుంచి వచ్చే అర్జీలు ప్రభుత్వం విధించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్పందన గ్రీవెన్స్ పోర్టల్‌ను ప్రతిరోజూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల్లో రీ ఓపెన్ అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పశుబీమా పథకం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో విద్యుత్ ఎలక్ట్రానిక్ బైక్స్ స్టాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి కె లక్ష్మి శివ జ్యోతి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ ప్రసాద్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, డిఎస్‌ఒ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒ-2గా వీరాంజనేయులు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు మండల విద్యాశాఖ అధికారి-2గా గోగుల వీరాంజనేయులు సోమవారం బాధ్యత లు చేపట్టారు. వీరాంజనేయులు మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా బాధ్యతలు నిర్వహిస్తూ, ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా బల్లికురవ మండలంలోని అంబడిపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడుగా బదిలీ అయ్యారు. అయితే ప్రభుత్వం ప్రతి మండలానికి రెండో ఎంఈఓను నియమిస్తున్న క్రమంలో, వీరాంజనేయులు పంగులూరు మండల విద్యాశాఖ అధికారి-2 గా నియమించారు. సోమవారం నాడు వీరాంజనేయులు పంగులూరు మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి-2గా బాధ్యతలు చేపట్టారు. మండల విద్యా శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వీరాంజనేయులు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలియజేశారు.

తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంతి

సంతమాగులూరు తహశీల్దారుగా ప్రశాంతి

ప్రజాశక్తి-సంతమాగులూరు

సంతమాగులూరు తహశీల్దారుగా టి ప్రశాంతి సోమవారం రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రశాంతి చెరుకుపల్లి మండలం నుంచి బదిలీపై సంతమాగులూరు వచ్చారు. ఇప్పటివరకు సంతమాగులూరులో తహశీల్దారుగా పనిచేసిన యు అశోక్ వర్ధన్ వేటపాలెం మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ఆమెకు ఘన స్వాగతం పలికారు.

తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సంధ్యశ్రీ

పర్చూరు తహశీల్దారుగా సంధ్యశ్రీ

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు తహశీల్దారుగా కె సంధ్యశ్రీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సంధ్యశ్రీ మాట్లాడుతూ గ్రీవెన్స్ ప్రతి సోమవారం విధిగా నిర్వహించాలని, ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంధ్యశ్రీ తెలిపారు. ఆమెకు సర్వేయరు సురేష్, విఆర్‌ఓలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

సివిల్స్ ర్యాంకర్ సుజితను అభినందిస్తున్న రవికుమార్

లక్ష్మీ సుజితను ఆదర్శంగా తీసుకోవాలి

హర్షిణి చైర్మన్ రవికుమార్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కఠోర శ్రమతో సివిల్స్ ఫలితాల్లో 311 ర్యాంకు సాధించిన వీరగంధం లక్ష్మీ సుజిత కృషి ప్రశంసనీయమని, యువత లక్ష్మీ సుజితను ఆదర్శంగా తీసుకోవాలని హర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అన్నారు. సోమవారం మార్టూరులోని శ్రీనివాస విద్యాసంస్థల అధినేత వీరగంధం శ్రీనివాస్, భవాని దంపతుల కుమార్తె అయిన లక్ష్మీ సుజిత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల విడుదల చేసిన సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 311 ర్యాంక్ సాధించడం పట్ల గోరంట్ల రవికుమార్ అభినందనలు తెలిపారు. స్వయంకృషితో మంచి ర్యాంక్ సాధించి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో లక్ష్మీ సుజిత టాపర్‌గా నిలవడం పట్ల రవికుమార్ ప్రశంసించారు.

లక్ష్మీ సుజిత భవిష్యత్తులో మరెన్నో అత్యున్నత బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హర్షిణి విద్యాసంస్థల మార్టూరు ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైక్‌ను ఆవిష్కరిస్తున్న మేనేజర్ లెనిన్‌బాబు

ఫ్యాషన్ ప్లస్ 100 సిసి బైక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

హీరో మోటార్స్‌కు చెందిన ఫ్యాషన్ ప్లస్ 100 సిసి బైక్ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యధిక మైలేజీతో అందరికి అందుబాటు ధరలో రావడం అభినందనీయమని ఎస్‌బిఐ మేనేజర్ లెనిన్‌బాబు అన్నారు. సోమవారం మార్టూరు హీరో ఆథరైజ్డ్ డీలర్ లక్ష్మీ గణపతి మోటార్స్ షోరూంలో హీరో ఫ్యాషన్ ప్లస్ 100 సిసి బైక్‌ను మేనేజర్ ఆవిష్కరించారు. మార్కెట్లోకి వివిధ రకాల కంపెనీలకు చెందిన బైక్‌లు విడుదల అవుతున్నప్పటికీ హీరో మోటార్స్‌కు చెందిన బైక్‌లకు ఎంతో ఆదరణ ఉందన్నారు. హీరో ఆథరైజ్డ్ డీలర్ లక్ష్మీ గణపతి మోటార్స్ మేనేజింగ్ పార్టనర్ కళ్లేపల్లి శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. హీరో మోటార్స్ నుంచి వినియోగదారుల అభిరుచి మేరకు ఎప్పటికప్పుడు సరికొత్త మోడళ్లను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అత్యధిక మైలేజ్ కావాలనుకునే వారికి హీరో ఫ్యాషన్ ప్లస్ 100 సిసి బైక్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విడుదలైన వెంటనే ఫ్యాషన్ ప్లస్ బైక్ వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, హీరో షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రెడిట్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో

ప్రజాశక్తి-సంతమాగులూరు

ఈ నెల 20 , 21వ తేదీలలో జరిగే క్రెడిట్ క్యాంపును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జి లక్ష్మీదేవి కోరారు. సోమవారం మండల పరిషత్ సమావేశం హాలులో, వెలుగు సీసీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వివోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు క్రెడిట్ క్యాంపు మొదలవుతుందన్నారు. ఇందులో పీఎంఈజీపి, పిఎంఎఫ్ఎంఇ, ఫిష్ ఆంధ్రా, పొట్టేళ్ల యూనిట్స్, గేదెల యూనిట్స్, కిరాణా యూనిట్లకు సంబంధించి ఎస్‌హెచ్‌జి మహిళలకు మరియు ఇతరులు అందరికి రుణ సదుపాయం కల్పించేందుకు, ఎంపీడీవో ఆధ్వర్యంలో లబ్ధిదారుల నమోదు జరుగుతుందన్నారు. 21వ తేదీన అడవిపాలెం, వెల్లలచెరువు, కామేపల్లి, మామిళ్లపల్లి, కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెం, ఏల్చూరు గ్రామాల సచివాలయం పరిధిలోని లబ్ధిదారులందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. అలాగే 21వ తేదీన జరిగే క్యాంపునకు కూడా లబ్ధిదారులు హాజరయ్యే విధంగా చూడాలని సచివాలయ ఉద్యోగులను ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో వెలుగు ఏపీఎం మస్తాన్‌రావు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఇల్లూరి లక్ష్మీ శేషు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం

ప్రగతి స్కాలర్‌షిప్‌నకు 38 మంది ఎంపిక

విద్యార్థినులను అభినందనలతో ముంచెత్తిన కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-వేటపాలెం

బి టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న 38 మంది విద్యార్థినులు జాతీయ స్థాయిలో ఎఐసిటిఇ ప్రగతి స్కాలర్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో విద్యార్థినులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ కళాశాలలో బి టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు 32 మంది, డిప్లమా మొదటి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థినులు ప్రగతి స్కాలర్‌షిప్‌ను సాధించినట్లు తెలిపారు. అత్యధిక స్కాలర్షిప్‌లు పొందిన కళాశాలల్లో తమ కళాశాల బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో మొదటిస్థానం సాధించగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ కింద బి టెక్ విద్యార్థులకు సంవత్సరానికి రూ.50 వేలు, 4 సంవత్సరాలకు (మొత్తం రూ.2 లక్షలు), డిప్లమా విద్యార్థులకు సంవత్సరానికి రూ.50 వేల చొప్పున 3 సంవత్సరాలకు (మొత్తం రూ.1.50 లక్షలు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు అందజేస్తారని వివరించారు. స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులు చదువులో మంచి శ్రద్ధ కనబరచి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ అక్రిడిషన్స్ సి సుబ్బారావు మాట్లాడుతూ ప్రగతి స్కాలర్‌షిప్‌ను పొందిన విద్యార్థినులు విజ్ఞానాన్ని సముపార్జించి ఉన్నత ఉద్యోగ అవకాశాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. సమగ్ర విజ్ఞాన సముపార్జన, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జ్ ఎస్ అమరనాథ్‌బాబు కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నాగభైరవ ఆదినారాయణకు సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి-అద్దంకి

ఉత్తమ అధ్యాపకునిగా, కళాశాల ఆచార్యునిగా, శతాధిక గ్రంథ రచయితగా, గ్రంథ సంపాదకునిగా, దూర విద్య పాఠ్యాంశాల రచయితగా, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీతగా, గిడుగు భాషా సేవ పురస్కార గ్రహీతగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వ డైరక్టర్‌గా, ఆధునిక రైతు కష్టనష్టాలను కళ్లకు కట్టేలా రైతు జీవన చిత్రాన్ని 'మట్టిబండి' పేర మహా కావ్యంగా మలచిన కవిగా, అఖిలాంధ్ర కోటికి పరిచితులైన డాక్టర్ నాగభైరవ ఆదినారాయణకు సాహిత్య పురస్కారం లభించింది. సాహిత్య రంగంలో ఆయన చేసిన, చేస్తున్న కృషిని అభినందిస్తూ, పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్ట్ వారి సాహిత్య పురస్కారాన్ని జూలై నెలలో స్థానిక రామసుశీల నిలయంలో ఇవ్వనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. వీరికి పురస్కార ద్రవ్యంగా 10 వేల రూపాయలు, పట్టుబట్టలు, అభినందన పత్రం, జ్ఞాపిక అందించనున్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత డాక్టర్ నాగభైరవ ఆదినారాయణను నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, కుర్రా ప్రసాద్‌బాబు, యువి రత్నం, మిడసల మల్లికార్జునరావు, సంతవేలూరి కోటేశ్వరరావు, చిరంజీవి తదితరులు అభినందనలు అందజేశారు.

విద్యకు అధిక ప్రాధాన్యత : బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధ్యాన్యత ఇస్తుందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేల వంతున నగదు బహుమతులను తన నివాసంలో సోమవారం అందజేశారు. ఈసందర్భంగా బాలినేని మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాల ప్రోత్సాహకాలకు తోడు తాను కూడా అంతే నగదు విద్యార్థులకు ఇస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం నాడు-నేడు, జగనన్న అమ్మఒడి, స్కూల్ యూనిఫాం బుక్స్, యూనిఫాం కుట్టించుకునేందుకు నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం చదువులు ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్ష నాయకులు ఇంగ్లీషు మీడియం అవసరం లేదని వాదించారని తెలిపారు. అయినప్పటికీ జగన్‌మోహన్‌రెడ్డి పేద పిల్లలు కూడా ఇంగ్లీషు మీడియం చదువుకోవాలనే ఆలోచనతో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పొదిలి :** స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు అభినందన సభ న్విహించారు. ఈ సందర్భంగా మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు నగదు బహుమతులు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైసిపి అధ్యక్షురాలు ఎస్ కె నూర్జహాన్ బేగం , హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కరిముల్లా బేగ్, పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బీవీ రెడ్డి, పీడీ రామకష్ణారావు, ఉపాధ్యాయులు కొండారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అంజలి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. **కనిగిరి :** మండల పరిధిలోని ఏరువారిపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మేడం విష్ణువర్ధన్‌రెడ్డి, బిజ్జం అశ్వని,కాసుల యశస్వినికి నగదు బహుమతులు, మెడల్స్,ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దమ్ము వెంకటయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంతాజ్,స్కూల్ కమిటీ చైర్మన్ బిజ్జం వెంకారెడ్డి, విశ్రాంత ఎంఇఒ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులు దాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంపిపి వాకా అరుణ తెలిపారు. మండల పరిధిలోని ఇనమనమెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.3 వేలు, రూ.2 వేలు, వెయ్యి రూపాయలు నగదు బహుమతిని, ప్రశంసా పత్రం, మెడల్స్ అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎన్.నాగ కళ్యాణి, పాఠశాల దాతలు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఎనుముల అంజిరెడ్డి, కొండూరి రమణా రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.**పెద్దదోర్నాల :** మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుతులు, మెడల్స్, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మీబాయి, పిఎంసి అధ్యక్షుడు గండి వీరయ్య.పాల్గొన్నారు.**పెద్దారవీడు :** మండల పరిధిలోని సుంకేసుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలను సోమవారం సన్మానించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ వంతులను సన్మానించారు. ప్రథమ బహుమతిగా గుడ్డెపోగు నవీన్, ఆవుల రంగరాజుకు రూ.3000, ద్వితీయ బహుతిగా మండ్లా శివకాశికి రూ.2000, తతీయ బహుమతిగా బెజవాడ యశ్వంత్‌కు రూ.1000 నగదు బహుతులు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడ్డెపోగు రమేష్, ఎంపిటిసి భూతపాటి అభ్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ దుగ్గి చిన్ననారరెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** నాడు- నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారినట్లు జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ యన్నాబత్తిన అరుణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎల్.మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అరుణ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినులు జె.శ్రీలేఖ, ఎస్‌కె. సమీరా, సిహెచ్.శ్రీనిధికి నగదు బహుతులు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు బి.శివన్నారాయణ, ఆవుల శ్రీనివాసరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎంవి.సుబ్బారావు, వైస్ చైర్మన్ అనురాధ పాల్గొన్నారు.**నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని ఈదుమూడి జిల్లాపరిషత్ హైస్కూల్ జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ప్రథమ , ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు మందారపు అభినయశ్రీ (మార్కులు 555), పెనిగండ్ల లక్ష్మీ అభిజ్ఞ (542),ఇంటూరి ఎతేద్యా (397)కు వరుసగా మూడు వేలు, రెండువేలు వెయ్యి రూపాయల నగదు తో పాటు మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పి. శంకరరావు, సొసైటీ చైర్ పర్సన్ పూర్ణ చంద్రరావు, కూనం చినవీరయ్య, బోలె ఆంజనేయులు విద్యా కమిటీ చైర్మన్ విజయకుమార్, శ్రీనివాసరావు, మోహనరావు, సిఆర్‌పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **మార్కాపురం :** ప్రభుత్వ బడుల్లో సౌకర్యాల కల్పనతో రూపురేఖలు మార్చేశారని, దీంతో పాటు ప్రభుత్వ బడుల్లో విద్యను మరింత బలోపేతం చేసేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎం.చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతి, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు, మెడల్స్ ,ప్రశంసా ప్రతాలు అందజేశారు. కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్. అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, తర్లుపాడు ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, తర్లుపాడు జడ్‌పిటిసి వెన్నా ఇందిర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తున్న బాలినేని

మద్దిపాడులో సర్టిఫికెట్లు అందజేస్తున్నఎంపిపి వాకా అరుణ

స్మార్ట్ జెన్ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి-సింగరాయకొండ

శింగరాయకొండలో ఐటిఐ కళాశాల రోడ్‌లోని నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్‌జెన్ గ్లోబల్ స్కూల్‌ను కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎంసిఎస్.శాస్త్రి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో కూడిన విద్యను విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్, సెంట్రలైజ్డ్ ఎసి, దూర ప్రాంతాల నుంచి వచ్చేందుకు వ్యాన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-దర్శి

పారిశుధ్య (క్లాప్‌మిత్ర) కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 8 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు కోరారు. కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశధ్య కార్మికులకు వేతనం రూ. 18 వేలు పెంచుతామని వాగ్దానం చేసినట్లు తెలిపారు. తర్వాత రూ. 10 వేలు ఇస్తామని జీవో తెచ్చినట్లు తెలిపారు. అవి కూడా 8నెల నుంచి ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కార్మికులకు రక్షణ పరికరాలు బూట్లు, గౌజ్లు, మాస్కులు, సబ్బులు, యూనిఫామ్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్, నాయకులు దానయ్య, గంగయ్య, తిరుపతమ్మ, మరియమ్మ, బాలగురవయ్య, దావీదు,వీరయ్య, ప్రసాద్, చిన్న, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలోని 1వ వార్డు పరిధిలోని చందమామ అపార్ట్‌మెంట్ సమీపంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. రూ. 15 లక్షలు వ్యయంతో రహదారిని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రాధాన్యతా క్రమంగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. 1వ వార్డు కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలతా రామక్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వైసిపి నాయకులు తాటిపర్తి చెన్నారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని సోమవారం సందర్శించారు. అనంతరం వినోద్ పాత్రికే యులతో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించలేమంటూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలు కొనుక్కోవాలంటూ ఇంటర్ విద్యాశాఖ ఆదేశించడాన్ని ఖండిస్తున్నామన్నారు. విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నామంటూ గొప్ప గొప్ప మాటలు చెప్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించి, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాలన్నారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్య చరణతో ఆందోళనలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను సందర్శించి సమస్యలను గుర్తించి ఉద్యమ కార్యచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ ఒంగోలు నగర అధ్యక్ష కార్యదర్శులు శశాంత్, హేమంత్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

"జగనన్న సురక్ష" కార్యక్రమంలో భాగంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు, అన్ని సేవలు అందేలా చూడాలని కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై సోమవారం మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో రెండు బందాలను ఏర్పాటు చేస్తా మన్నారు. వీరు నిర్దేశించిన తేదీలలో సచివాలయాలలో క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారన్నారు. క్యాంపు నిర్వహిం చడానికి వారంరోజుల ముందు ఆయా సచివాలయాల వాలంటీర్లు తమ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికీ వెళ్లి అర్హత ఉన్నా ప్రభుత్వ పథకాలు అందకపోవడం, ఇతర సమస్యలను గుర్తించాలన్నారు. వారి నుంచి పథకాలకు అవసరమైన సర్టిఫికెట్లను తీసుకుని సచివాలయంలో నమోదు చేయాలన్నారు. ప్రజల వద్ద సరైన సర్టిఫికెట్లు లేకపోతే వారితో వెంటనే దరఖాస్తు చేయించి త్వరగా సర్టిఫికెట్ వచ్చేలా చూడాలన్నారు. క్యాంపు రోజు మండల ప్రత్యేక బందంతోపాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కచ్చితంగా ఉండాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలన్నారు. వెంటనే పరిష్కారవ ంయ్యే అవకాశం ఉంటే వాటిని ఆ రోజే పూర్తి చేయాలన్నారు. వెంటనే పరిష్కారం కాని సమస్యలకు నిర్దిష్ట తేదీని తెలియజేస్తూ లబ్ధిదారులకు రశీదు ఇవ్వాలన్నారు. రశీదులో పేర్కొన్న తేదీ లోపు ఆ పథకం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వైచెర్లోపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా క్యాలెండర్ విడుదల చేసి కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిం చేందుకు చర్యలు తీసుకుం టున్నారన్నారు. గత నాలుగేళ్ల కాలంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.7 లక్షలకు పైబడి లబి పొందిన పేదలు ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు అల్లు భూపాల్‌రెడ్డి, అల్లు ఆంజనేయరెడ్డి, జోగి వెంకట నారాయణ, గంటా గురువారెడ్డి, డిఎల్‌డివో సాయికుమార్, ఎంపిడివో విజయ, తహశిల్దార్ వేణుగోపాల్, ఎంఈవో బి మస్తాన్ నాయక్‌తో పాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూలో మంత్రి సురేష్

'సిఆర్ ఫండ్స్'పై అవగాహన ఉండాలి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి నిరూప్‌రెడ్డి

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రామీణ ప్రాంత యువత ఉపాధి కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే కార్పొరేటివ్ రెస్పాన్స్ బులిటీ ఫండ్స్ (సిఆర్ ఫండ్స్) వినియోగంపై గ్రామీణ ప్రజల అవగాహన కలిగి ఉండాలని సుప్రీంకోర్టు న్యాయవాది నిరూప్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎం.నిడమలూరు గ్రామంలో సిఆర్ ఫండ్స్ నిర్వీర్యంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరూప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే సిఆర్ ఫండ్స్ ఉన్నట్లు కూడా గ్రామీణ ప్రజలకు చాలామందికి తెలియదంటే అతిశయోక్తి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నిధులను దారి మళ్ళిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఈ నిధులు విడుదల, వినియోగంపై సమగ్ర సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తేనే అవి సద్వినియోగం అవుతాయన్న భావనను నిరుప్ రెడ్డి వ్యక్తం చేశారు. ప్రముఖ హార్ట్ సర్జన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రకతి వైద్యంతో ఆయుర్వేద మందులను తయారు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఒంగోలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మన్నం ప్రసన్నరాజు తదితరులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పిడుగురాళ్ల వెంకట శేషమ్మ, టిడిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి ప్రకాష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అతిథులను సన్మానిస్తున్న గ్రామస్తులు

రూరల్ అర్బన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని రూ.100 కోట్లతో చేపట్టిన రూరల్ అర్బన్ అభివద్ధి పనులను కేంద్ర బందం సోమవారం పరిశీలించింది. కేంద్ర బందం సభ్యులు కె.ఎం.బాలాజీ ఆధ్వర్యంలో తొలుత చేపల మార్కెట్‌ను పరిశీలించారు. అనంతరం మత్స్యకారులతో సమావేశమయ్యారు. మార్కెట్ నిర్మాణం చేపట్టడం వల్ల చాలా ఆనందంగా మత్స్యకారులు వివరించారు. అనంతరం ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించి తాగునీరు సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. రైల్వే రోడ్‌లోని సిసి రోడ్లను, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పార్కింగ్ స్థలాన్ని. జలశుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మల్లె తోటలోని సిమెంట్ రోడ్లను పరిశీలించారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. బుంగ బావి పార్కును పరిశీలించి అక్కడ పొంగబావి చెరువు అభివద్ధి చేయాలని పూర్తి స్థాయిలో అభివద్ధి చేసే ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ అభివద్ధి అధికారి కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం రూరల్ అర్బన్ పథకం ద్వారా చేపట్టిన అభివద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనాథ్, మండల పరిషత్ అభివద్ధి అధికారి షేక్.జమీఉల్లా, పంచాయతీరాజ్ ఎఇ కోట శ్రీహరి, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

రహదారిని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

సిబ్బంది నిర్లక్ష్యం వీడాలి : పీడీ

పజాశక్తి-టంగుటూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేర్చే క్రమంలో అధిక శాతం సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, వారు పనితీరు మార్చుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ కెపి ప్రాజెక్టు డైరెక్టర్ బడుగు బాబురావు హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలోని హార్టికల్చర్ సెంటర్ భవనంలో టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాల విఓఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళా గ్రూపులలోని సభ్యులతో నిరంతరం మమేకమై పథకాలను అర్హులకు అందేలా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు నరసింహారావు, సుబ్బారావు, ప్రసాద్, ఆదిశేషు, శ్రీను, ఎపిఎంలు ఎం హనుమంతరావు, భాగ్యలక్ష్మి, విఓఎలు, వెలుగు సిపిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపకలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండల పరిధిలోని వేములకోట గ్రామంలో ఎస్‌టి, రజక, ముదిరాజ్ కులాలకు చెందిన 50 కుటుంబాల వారిని గత ఆరేళ్లుగా మానసికంగా, ఆర్థికంగా, ఇబ్బందులకు గురిచేస్తున్న జగన్నాథం పోలయ్య అనే కోర్టు గుమస్తాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజనసైన్యం నాయకులు జనుమాల నాగయ్య, వైసిపి నాయకుడు జంకె చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ జగన్నాథం పోలయ్య తమ ఇంటి సమీపంలోని మక్కెన తుమ్మలయ్య , కన్నెబోయిన సాలమ్మ, జగన్నాథం రామారావు, మరో 50 కుటుంబాల వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్మించిన సిసి రోడ్డుపై ఎవరు నడవకూడదని, ఆ దారి తమదంటూ వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. కులం పేరుతో బహిరంగంగా తిడుతూ అందరిని కోర్టుకు ఈడుస్తానని భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం ఉప కలెక్టర్ సేతు మాధవన్, డిఎస్‌పి జి.వీర రాఘవరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బాధితులు తుమ్మలయ్య, వెంకటసుబ్బులు,పెద్దకాశయ్య, హరికష్ణ, శివ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

మట్టి నమూనాలు సేకరణ

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని ఒక్కొక్క రైతు భరోసా కేంద్రం పరిధిలో 24 మట్టి నమూనాలు చొప్పున మొత్తం 471 భూసార నమూనాలను సేకరించి ఒంగోలు భూసార పరీక్ష కేంద్రానికి పంపించినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని ముండ్లపాడు-1 రైతు భరోసా కేంద్రం పరిధిలోని పొలాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఆదివారం భూసార పరీక్ష నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ పంట వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహిస్తే భూమిలోని పోషకాల శాతం తెలుస్తుందని తెలిపారు. నేల ఆరోగ్యం, పోషకాల లభ్యత తెలుసుకొని దానికి అనుగుణంగా స్థూల, సూక్ష్మ పోషకాలను పంటలకు అందించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. మట్టి పరీక్షల అనంతరం భూసార విశ్లేషణ ద్వారా భూమి భూసార శాతం తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ వై. విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రవిచంద్రుడు, రైతులు పాల్గొన్నారు.

75 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రాన్ని మండల పరిధిలోని కొత్తపాలెం, పెట్లూరు, వర్ధినేనిపాలెం, జగ్గరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 973 పొగాకు బేళ్ల సోమవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 973 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 75 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.245, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.238.59 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాదికారి రామారావు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని సంజీవరాయునిపేట విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నరసింహరాజు ఈ నెల 18 న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అందులో భాగంగా విద్యుత్ అధికారులు, తోటి కార్మికులు నరసింహరాజు కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. అనంతరం రూ. 61,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ముండ్లపాడు సెక్షన్ ఎఇ వేంకటేశ్వర్లు , జెఇ చంద్రశేఖర్ రెడ్డి, ఎల్ఐ మునిస్వామి , ఎల్ఎం బాలనాగయ్య జెఎల్ఎంలు, షిఫ్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పామూరు

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 22న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి యేటా వీరనారాయణ, మాజీ కార్యదర్శి కె.మాల్యాద్రి కోరారు. పామూరు పట్టణంలో ఎల్ఎన్‌పురం, పుట్టమనాయుడుపల్లిలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలు పంచారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. మేట్లకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. రోజు వేతనం రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

వెలిగండ్ల ఎంఇఒ-2గా దేవిరెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల ఎంఇఒ-2గా దేవిరెడ్డి రామిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంఇఒ దాసు ప్రసాద్, వైఎస్ఆర్ టిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గజ్జల తిరుపతిరెడ్డి, ఉపాధ్యా యులు సర్ను వెంకటేశ్వర్లు, సంజీవి, ఎస్.రోశిరెడ్డి, మునగాల రమణారెడ్డి, ఎస్.శ్రీనివాసరెడ్డి, కె.అబ్రహం, డి.వెంకటేశ్వరరెడ్డి, రత్నం తదితరులు అభినందనలు తెలిపారు.

కర పత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అర్ధవీడు

శాస్త్రీయ సమాజాన్ని నిర్మించడానికి జనవిజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా కషి చేస్తున్నట్లు జెవివి మండల అధ్యక్షుడు అటుకర మల్లికార్జున రావు తెలిపారు. జెవివి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక విశ్వభారతి హై స్కూల్ ఆవరణలో జనవిజ్ఞాన వేదిక లో సభ్యులుగా చేరండి అనే వాల్‌పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి మండల గౌరవాధ్యక్షుడు ఎం. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మూఢ నమ్మకాలను, మూఢ విశ్వాసాలను నిర్మూలించడానికి జెవివి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి యం. కేసిరెడ్డి మాట్లాడుతూ జెవివిలో సభ్యులుగా చేరి శాస్త్రీయ సమాజ నిర్మాణంలో పాల్పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయ కులు బాబూరావు, నరసయ్య, బి. రమణ, పి. రాజగోపాల్ రెడ్డి, పి. వెంకట రాజు, పి రంగనాయకులు, పి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ తొలగింపు

ప్రజాశక్తి-పామూరు

మండల పరిధిలోని డివిపల్లిలో ఓ రైతు పొలానికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశాడు. అదే గ్రామానికి చెందిన రైతులు రోడ్డును ఆక్రమించి పెన్సింగ ఏర్పాటు చేసినట్లు సచివాలయంలో విఆర్ఒ రఫీకి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన విఆర్ఒ సోమవారం ఘటనా స్థలాన్ని పరిశీలించి ఫెన్సింగ్‌ను తొలగించాడు. రోడ్డు ఉన్న విషయం తమకు తెలియదని రైతు విఆర్ఒకు తెలిపాడు. సర్వేకు చలానా కట్టాలని విఆర్ఒ రైతుకు చూచించాడు. చలానా కట్టి రశీదు తీసుకొని వస్తానని రైతు చెప్పడంతో ఫెన్సింగ్ ఏర్పాటును నిలుపుదల చేశారు.

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి తెలిపారు. పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన స్నేహలతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్ నాయక్, పెద్దారవీడు ఎంఇఒ శ్రీనివాసులు, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, పాఠశాల చైర్మన్ చిట్టె వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కోటేశ్వరమ్మకు పరామర్శ

ప్రజాశక్తి-సింగరాయకొండ

శింగరాయకొండకు చెందిన రాజు వీరరాఘవరెడ్డి ఆదివారం మృతిచెందాడు. మృతుడి భార్య, దేవస్థానం పాలక మండల సభ్యురాలు రాజు కోటేశ్వరమ్మ, కుమారుడు, వైసిపి నాయకుడు రాజు వెంకటేశ్వరరెడ్డిని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్, ఎస్‌కె.సలీంబాషా, షేక్.పటేల్ నాయుడు, కుమార్, షేక్‌రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల పరిధిలోని హైదర్‌పేట నివాసి పెరుమాళ్ల లక్ష్మి ఇటీవల సహజ మరణం చెందారు. వారి కుటుంబానికి సోమవారం వైఎస్ఆర్ బీమా కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందించారు. ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా ప్రతి కుటుంబానికి ధీమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీటా వేణుగోపాల్, బొనిగల డేవిడ్ రాజు, మహిళా సంరక్షణ కార్యదర్శి సుప్రియ, ప్రేమకుమారి పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ అఫ్ సింగరకొండ, అద్దంకి ఆధ్వర్యంలో శంఖవరప్పాడు జడ్పీ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి ఉపయోగపడే రూ.12 వేల విలువైన పుస్తకాలను దాతలు బహూకరించారు. ఈ కార్యక్రమం జాగర్లమూడి శివకుమారి సౌజన్యంతో జరిగినది. రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సెక్రటరీ చిన్ని మురళీకృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు జాగర్లమూడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, చప్పిడి వీరయ్య, తాళ్లూరి బాబురావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, స్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్కూలుకు అందించిన పుస్తకాలతో విద్యార్థులు బాగా చదువుకొని తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. మంచి పుస్తకం కొనుక్కో.. అని కందుకూరి వీరేశలింగం పంతులు, పుస్తకానికి మించిన భూషణం ఏది లేదని మహాత్మాగాంధీ చెప్పారని గుర్తు చేశారు. ప్రతివారు లైబ్రరీని ఉపయోగించుకోవాలని చెప్పారు. అనంతరం దాత శివకుమారిని ఘనంగా సత్కరించారు.

పాఠశాలకు పుస్తకాలను బహూకరిస్తున్న దాతలు

పోలీస్ సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తాం: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా వుంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గతంలో గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ తన్నీరు వెంకటేశ్వర్లు సతీమణి నాగలక్ష్మికి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య వచ్చినా, ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సాయమందించడానికి పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ బి సెక్షన్ సూపరింటెండెంట్ కె రాధిక పాల్గొన్నారు.

విడోఫండ్ చెక్కులను అందజేస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నేడు కౌలు రైతు కార్డులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-వేమూరు

2023 సంవత్సరానికి సంబంధించి కౌలు రైతు కార్డులు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సునీత తెలిపారు. వేమూరు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో మంగళవారం కౌలు రైతు గుర్తింపు కార్డులకు సంబంధించి అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులు రెవెన్యూ, వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి సంయుక్తంగా వారికి ఆధార్ కార్డు, పాస్ పుస్తకం జిరాక్స్, వన్ బి, కౌలు ఖరారునామా పూర్తి చేసి అర్హత ఉన్నట్టయితే ఆ రైతులకు రెవెన్యూ శాఖ వారు పరిశీలించి విఆర్ఓ లాగిన్‌లో అప్లోడ్ చేస్తారు. దీనికి విధిగా ఓనరు, సాగుదారుడు, విఆర్ఓ, విఏఏ ఆధ్వర్యంలో అగ్రిమెంట్ చేసుకోవాలని అన్నారు. అదే విధంగా ఫోటోలు తీసి దరఖాస్తు పత్రానికి జతపరచాలన్నారు. వీఆర్వో లాగిన్‌లో అప్లోడ్ చేసిన అర్హుల జాబితా నుంచి సిసిఆర్సి కార్డు తీయటం, దానిని వ్యవసాయ శాఖ వారికి ఇవ్వడం, వారు అర్హతను బట్టి వారి లాగిన్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందని అన్నారు. కౌలు రైతులు పంటకు కావాల్సిన విత్తనాలను, ఎరువులు, పురుగు మందులు గవ్నమెంట్ ద్వారా 50 శాతం రాయితీపైన పొందుతారని అన్నారు. కౌలు రైతు పంట అకాల వర్షాల వల్ల దెబ్బ తిన్నా, పాడైపోయినా పంట నష్ట పరిహారం వర్తించాలంటే తప్పకుండా కౌలు రైతు కార్డు ఉండాలని అన్నారు. కౌలు రైతుకు కౌలు రైతు కార్డు ఉండడం వల్ల పంటను మద్దతు ధరతో అమ్ముకోవచ్చని తెలిపారు. రైతన్నలు కౌలు రైతు గుర్తింపు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సునీత కోరారు.

షష్ఠి పూర్తి వేడుకల్లో రోటరీ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, ఎఫర్ట్ మోహన్‌రావు

రోటరీ సారథులకు షష్టి పూర్తి వేడుకలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

రోటరీ జీవన ప్రస్థానంలో ఎన్నో అడుగులు వేసి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి ఆరు పదులు పూర్తిచేసుకున్న రథ సారథులను ఒకే వేదికపైకి చేర్చి షష్ఠి పూర్తి వేడుకలు నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు కృషి అభినందనీయమని 3150 రోటరీ జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం మార్టూరులోని శ్రీ దుర్గ మల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్వహించిన ఆరుపదుల ఆత్మీయ వేడుకల కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషి జీవన ప్రస్థానంలో 60వ మైలురాయి దాటుకొని రావడం ఒక అరుదైన ఘట్టమని అన్నారు. జీవన గమనంలో ఎన్నో అనుభవాల తో పరిపూర్ణత పొంది కీలకమైన మజిలీకి తొలి అడుగులు వేసే స్థితప్రజ్ఞులను సరికొత్త శైలిలో సత్కరించి వారి అనుభవాలను నేటి యువతకు స్ఫూర్తిదాయక సందేశంగా అందించడానికి రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా రోటరీ గ్రామ వికాస్ చైర్మన్ జాష్టి వెంకట మోహనరావు, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు కొర్రపాటి ఖాజారావు, కుర్రా వెంకటరామయ్య, కోశాధికారి గరిమిడి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆంధ్రా ప్రాంతానికి చెంది ఆరు పదులు నిండిన పూర్వ రోటరీ గవర్నర్లు, రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు సభ్యులు శివనారాయణరావు-అన్నపూర్ణ, అన్నే రత్నప్రభాకర్-శివకుమారి, జాష్టి రంగారావు-ప్రమీల, డాక్టర్ రవి వడ్లమాని-రాజ్యలక్ష్మి, కేపీ రంగారావు-రాజేశ్వరి, డాక్టర్ సి శ్రీరామమూర్తి-సుబ్బాయమ్మ, జి వెంకటేశ్వర్లు-విజయలక్ష్మి, ఎమ్ శ్రీనివాసరావు-లక్ష్మి, కె ఆంజనేయరాజు-శివకుమారి, డాక్టర్ ఏలూరి కృష్ణమూర్తి-శివకుమారి, సిహెచ్ బసవరాములు-శివపార్వతి, కొయ్యలమూడి హనుమంతరావు-రాజ్యలక్ష్మి, ఎస్ఎమ్ బుడే-అబ్దుల్ బీ దంపతులకు షష్ఠి పూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ 2023-24 అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివ రావు, మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి, ఖాజా హుస్సేన్, చెరుకూరి అంజిబాబు, ఎమ్ ఈశ్వరప్రసాద్, కందిమళ్ల రవిబాబు, కొర్రపాటి సుబ్రమణ్యేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

నాగులపాలెంలో చెరువును పరిశీలిస్తున్న దృశ్యం

నాగులపాలెంలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం నాగులపాలెం గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రతి గడపకూ తిరిగి జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని వైసిపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కష్ణమోహన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీ మంచినీటి చెరువును పరిశీలించారు. అనంతరం చర్చిలో ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ తదితర ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరాకుల రూతుమ్మ, ఎంపీటీసీ మొరుగోలు సరోజినమ్మ, పర్చూరు వైసిపి మండల కన్వీనర్ కటారి అప్పారావు, కూరాకుల బిల్లా, పర్చూరు వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, మాజీ ఎంపీపీ కోట హరిబాబు, మేడికొండ అశోక్, మద్దిరాల ఆసి, బొత్తు ఎకోస్వా, మెరుగోలు బెంజిమెన్, శ్రీకాంత్, శేషగిరి, రామకృష్ణ, మాణిక్యరావు, బుక్య, బ్రహ్మ, రాజేష్, పులిపాటి డేవిడ్, గేరా భాస్కరరావు, మరియు పర్చూర్ మాజీ వైస్ సర్పంచ్ గాదె సురేష్, ఆకుల హేమంత్, గౌతమ్, ఉప్పలపాటి అనిల్, అడపా సుధాకర్ రెడ్డి, దగ్గుబాటి రామకష్ణ, నాగమణి, కోలా శ్రీహరి, ముప్పాళ్ల రాఘవయ్య, గోరెంట్ల నాగేశ్వరావు, మున్నం నాగేశ్వరావు, మరియు పర్చూర్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. పర్చూరు మండల అధికారులు పర్చూరు ఎంపీడీఓ ప్రద్యుమ్న కుమార్, నాగులపాలెం పంచాయతీ సెక్రెటరీ పఠాన్ మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మి

వెల్లటూరులో ఆణిముత్యాల అవార్డులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు గ్రామ సర్పంచ్ చౌటురి లక్ష్మి మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన షేక్ ప్రభు తేజ్ వల్లి, ద్వితీయ స్థానం లుక్కా సాయి, తృతీయ స్థానం సాధించిన అమృతలూరు సంజయ్ ఆదిత్య, అంబటి అధిన బ్లెస్సిలకు వీటిని అందించినట్లు హెచ్ఎం కర్రా అరుణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ చెన్ను సాంబశివరావు, వైస్ చైర్మన్ నాగ రుక్మిణి దేవి, నాగ చాందిని తదితరులు ఉన్నారు.

బొమ్మనంపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆణిముత్యాలు

బొమ్మనంపాడులో విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-అద్దంకి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బొమ్మనంపాడులో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతిలో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం వచ్చిన పవర్పుల హేమంత్, ద్వితీయ స్థానం వచ్చిన జివి మణికంఠ తేజ, తృతీయ స్థానం వచ్చిన తన్నీరు మంజులను విద్యా కమిటీ చైర్మన్ పెట్లూరి శాంతి, ఎంపిటిసి కామేపల్లి నాగేంద్రమ్మలు ప్రశంసా పత్రాలు, మెడల్స్, నగదు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి అభినందించారు. విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ నాగేశ్వరరావు, జ్యోతి శ్రీమన్నారాయణమూర్తి, కోవి శ్రీనివాసరావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కౌలు అర్హత కార్డులు

ప్రజాశక్తి-కొల్లూరు

అర్హులైన ప్రతి కౌలుదారునికి కౌలు అర్హత కార్డులు అందించాలని తహశీల్దారు ఏ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులకు సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 26 వరకు సచివాలయం పరిధిలోని విఏఏలు సిసిఆర్‌సి కార్డు అందించాలని ఆదేశించారు. పంచాయతీ అధికారి రవిబాబు మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి జూలై 24 వరకు జరిగే జగనన్న సురక్ష పథకంలో అందరూ పాల్గొనాలని ఆయన అన్నారు.

బ్యాటరీ దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-పర్చూరు

నిలిచిఉన్న వాహనాలలో బ్యాటరీలు చోరీ చేస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ చెంచుప్రసాద్ అందించిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేటకు చెందిన కె కృష్ణ, మహేష్, పౌలు పర్చూరులో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో అదుపులోకి తీసుకొని విచారించి వారివద్ద నుంచి బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసుకొని కోర్టుకు హాజరు పరిచామన్నారు. గతంలో అనేక చోట్ల బ్యాటరీల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు.

శివారు కాలనీల్లో...

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మేయర్, కమిషనర్‌కు సిపిఎం, సిపిఐ, నగర అభివృద్ధి కమిటీ వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోని శివారు కాలనీలకు, కొప్పోలుకు ఏడు రోజులకు ఒకసారి కాకుండా మూడు రోజులకొకసారి తాగునీటిని సరఫరా చేయాలని, నగరంలో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం, సిపిఐ, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగరంలోని శివారు కాలనీలకు, కొప్పోలుకు ఏడు రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా జరుగుతోందని, దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆయా ప్రాంతాలకు మూడు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు. నగరంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.339 కోట్ల నిధులు వెంటనే తేవాలన్నారు. గుండ్లకమ్మ నీటి పథకాన్ని పూర్తి చేయాలని కోరారు. నగరంలో కరెంటు పోతే నాలుగు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారని వివరించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసి కరెంటు పోయినా నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను పరిష్కరిస్తామని మేయర్, కమిషనర్ హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మారెళ్ల సుబ్బారావు, టిబిఎస్. రాజు, మోటుపల్లి వెంకటేశ్వర్లు, బాబూరావు, సిపిఎం కొప్పోలు శాఖ కార్యదర్శి హనుమంతరావు, సిపిఐ నాయకులు లక్ష్మయ్య పాల్గొన్నారు.


మేయర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సహకార ఉద్యోగుల్ని దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలు

సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ, సహకార రంగంలో పనిచేసే ఉద్యోగులను దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఎపి వ్యవసాయ సహకార ఉద్యోగ సంఘాల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు విమర్శించారు. ఎపి వ్యవసాయ సహకార ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఒంగోలు పిడిసిసి బ్యాంకు వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి. రామాంజనేయరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ వ్యవసాయానికి ఎంతో చేయూతనిస్తున్న సహకార సంఘంలో ఇప్పటివరకు రైతుల భాగస్వామ్యంతో బాగా నడుస్తున్నట్లు తెలిపారు. వాటిని ప్రభుత్వం 50 శాతం వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తూ 64 చట్ట సవరణకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇదే జరిగితే వ్యవసాయ సహకార సంఘాలలో ప్రైవేట్ వ్యక్తుల సంస్థల పెత్తనం పెరిగిపోతుందన్నారు. దీంతో రైతులకు ఎలాంటి ఉపయోగపడక పోగా వారు, ఆయా సంస్థల ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటారన్నారు. తద్వారా వ్యవ సాయానికి నష్టం చేకూరుతుందన్నారు. ఈ చట్టాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీని అమలు జరపాలని కోరారు. 2019లో వేతన సవరణ చేయాల్సి ఉన్న నేటికి జరగకపోవటంతో ఈ సంఘాల్లో పనిచేసే ఉద్యోగులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. ఓ పక్క ధరలు, విద్యా వైద్య ఖర్చులు పెరిగి కుటుంబాల జీవన వ్యయం పెరుగుతుందన్నారు. వేతనాలు పెరగక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సహకార సంఘాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఖాళీ ఉన్నా భర్తీ చేయడం లేదన్నారు. దీంతో పని చేస్తున్న ఉద్యోగులపై అదనపు భారం పడుతుందన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాల న్నారు. వయోపరిమితిని 62 సంవత్సరాలుగా పెంచాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు, ఎపి వ్యవసాయ సహకార సంఘాల సంఘం (సిఐటియు) గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఇప్పటివరకు సహకార సంఘం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందన్నారు. దీంతో రైతాంగానికి ఎంతో కొంత ఉపయోగ పడుతుందన్నారు. సహకార సంఘాలు స్వయం పోషకత్వంతో నిలబడుతున్నాయని తెలిపారు. వీటిని కూడా కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి తీసుకొచ్చి ప్రభుత్వ బ్యాంకుల్లా కార్పొరేట్లకు సేవ చేసే విధంగా చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందన్నారు. అందులో భాగంగానే కేంద్రం సహకార రంగానికి ఓ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేయకపోతే జులై 3న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇతర సంఘాలు, ట్రేడ్ యూనియన్‌ల కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికి కూడా కదలిక పోతే జులై చివరలో చలో విజయవాడ నిర్వహించి ప్రభుత్వంతో తేల్చుకొంటామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లికార్జునరావు, మనోజకుమార్, రంగయ్య, రమేష్, రామిరెడ్డి, రాజేష్, బాలాజీ, ప్రసాదరావు, రమణారెడ్డి అంజిరెడ్డి, సహకార ఉద్యోగులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న సహకార సంఘం ఉద్యోగులు

అర్జీల పరిష్కారంలో

ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

: స్పందన అర్జీల పరిష్కారంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని స్పందన హాలులో డయల్ యువర్ కలెక్టర్, స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ కచ్చితంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. "జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ కె. శ్రీనివాసులు, డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, నారదముని, ఐసిడిఎస్ పీడీ మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి విజ్ఞప్తులను కలెక్టర్ స్వీకరించారు.

- మార్కాపురం మండలం నాయుడుపల్లి గ్రామం నుంచి ఎస్. నారాయణ రెడ్డి ఫోన్ చేసి తాను వికలాంగుడినని, పింఛను ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ అర్జీదారుని సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
- కొమరోలు మండలం రెడ్డిచెర్ల గ్రామం నుంచి ఎస్.పుల్లయ్య ఫోన్ చేసి తనకు రైతు భరోసా, పిఎం. కిసాన్ డబ్బులు పడడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు.
- హనుమంతునిపాడు మండలం చిన ఉప్పలపాడు గ్రామం నుంచి కె.మురళీధర్ రెడ్డి ఫోన్ చేసి తనకు అర్హత ఉన్నా జగనన్న ఆణిముత్యాలు అవార్డు ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని పరి శీలించాలని ఎంఇఒనుకలెక్టర్ ఆదేశించారు.
- అర్ధవీడు మండలం పాపినేని పల్లి గ్రామం నుంచి పెద లింగమూర్తి ఫోన్ చేసి తమ పొలానికి వెళ్లడానికి దారి ఇప్పించవలసినదిగా కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై విచారణ జరిపి అర్జీదారుని సమస్య పరిష్కరించాలని మండల తహశీల్దారు కలెక్టర్ ఆదేశించారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోదాములను కలెక్టర్ దినేష్ కుమార్ సందర్శించారు. నెలవారీ తనిఖీలలో భాగంగా సోమవారం కలెక్టర్ ఈవిఎం గోదాముల షట్టర్లకు వేసిన సీలును పరిశీలించారు. ఇక్కడ కల్పిస్తున్న భద్రతపై అధికారులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇన్‌ఛార్జ్, ఇతర అధికారులు తదితరులుపాల్గొన్నారు.

ఉత్సాహభరిత వాతావరణంలో

కెవిపిఎస్ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు అంబేద్కర్ భవన్‌లో ఉత్సాహ భరిత వాతా వరణంలో సోమవారం ప్రార ంభవ య్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా తరగతులు ప్రారంభంలో తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రకాశం జిల్లా నుంచి ఐఎఎస్ ర్యాంకు సాధించిన ఆణిముత్యం బొల్లిపల్లి వినూత్న, సుప్రీంకోర్టు న్యాయవాది సురేష్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎమ్‌డి ఆనందబాబు, సహాయ కార్యదర్శి బొమ్మతోటి రఘురాం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన అనే లక్ష్యాలు కలిగిన కెవిపిఎస్ పతాకాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ఎగుర వేశారు. కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కార్యదర్శి బొమ్మతోటి రఘురాం అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభను ఉద్దేశించి ఐఎఎస్ ర్యాంకర్ వినూత్న, సుప్రీంకోర్టు న్యాయవాది సురేష్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, కెవిపిఎస్ ప్రకాశం జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ జాలా అంజయ్య మాట్లాడారు. వందల సంవత్సరాల పాటు భారతదేశాన్ని పట్టిపీడించిన కుల వ్యవస్థ భారత రాజ్యాంగం పుణ్యమా అని సాధించుకున్న సమాన హక్కుల కారణంగా కొంత వెనకపట్టు పట్టిందన్నారు. నేటి పాలక పక్షాల కారణంగా కుల దురంహకారపు దాడులు, అవమానాలు, దౌర్జన్యాలు యదేశ్చగా తిరగతోడబడుతున్నాయన్నారు. కెవిపిఎస్ సంఘం నిరంతరం దళితుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న పోరాటాలు , దళితులు ఏ రంగంలోనూ తక్కువ కాదంటూ తమలాంటి ఐఎఎస్ ర్యాంకర్లకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయని వినూత్న పేర్కొన్నారు. ఉన్న అవకాశాలను ఉపయోగించి చట్ట పరిధిలో బలహీనులకు అండగా నిలవడానికి సహరిస్తామని చెప్పారు. అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు తిరుపాల్, రంగమ్మ, రాజు, రాఘవులు, చీకటి శ్రీనివాసరావు, దళితులు మాట్లాడారు. అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు ప్రిన్సిపల్‌గా నిర్వహించిన క్లాసులలో 'మతత్వం-ప్రమాదం' అనే క్లాసును ప్రజా సంఘాల నాయకులు పూనాటి ఆంజనేయులు బోధించారు.

ఐఎఎస్ వినూత్నకు మెమెంటో అందజేస్తున్న జాలా అంజయ్య